RNI-TELTEL/2017/72695

28 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :205

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నిజ్జర్ హత్యలో పాక్ ఐఎస్ఐ హస్తం!

- ఐఎస్ఐకి అనుకూలంగా వ్యవహరించిన నిజ్జర్
- కిరాయి నేరస్థులతో హత్యకు పథకం పన్నిన ఐఎస్ఐ
- ఆ మరక భారత్ పై పడేలా పాక్ గూఢచర్య సంస్థ కుట్ర

వివరాలు 2లో..



## వ్యారంటీ లేని కాంగ్రెస్ గ్యారంటీ ఎలా ఇస్తుంది?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దిక్కుమాలిన కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లి మంచినీళ్ల యుద్ధమేన న్నారు మంత్రి కేటీఆర్. మొండి చెయ్యికి ఓటేస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ చచ్చిన పామని.. వ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. సాగునీరు, తాగునీరు ఇవ్వని కాంగ్రెస్ గ్యారంటీలు ఇస్తా అంటే నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ రైతులు ఎరువులు, విత్తనాల కోసం క్యూ కట్టాల్సి వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్

వివరాలు 2లో..

## మోదీ మహబూబ్‌నగర్ పర్యటనలో స్వల్ప మార్పులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహబూబ్?నగర్ షెడ్యూల్?లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. మందుస్తు షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న ఉదయం 11: 20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1:30 గంటలకు బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.

వివరాలు 2లో..

### ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ వెళ్లి ధర్నా చేయవచ్చు కానీ

## టెక్కీలు ఇక్కడ చేయవద్దా?

చంద్రబాబు అరెస్ట్‌పై హైదరాబాద్‌లో నిరసనలు వద్దన్న కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి కౌంటర్

చంద్రబాబుకు మద్దతు తెలిపే వాళ్ల ఓట్లు కావాలి కానీ వారి నిరసనకు అనుమతివ్వరా? అని ప్రశ్న

నిరసన తెలియజేసేవాళ్లను అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తదనంతర పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్ లేదా తెలంగాణలో నిరసనలపై మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఏపీలో చూసుకోవాలని, కానీ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో ఇలాంటివాటిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్‌కు చంద్రబాబుకు మద్దతుగా నిరసన తెలిపే వాళ్ల ఓట్లు కావాలి కానీ వాళ్ళకి హక్కులు లేకుండా చేస్తారా? అని మండిపడ్డారు.

నిరసన తెలియజేసేవాళ్లని అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారని హెచ్చరించారు. అవసరమైతే వినతిపత్రం తీసుకొని అనుమతి ఇవ్వాలి అంతేకానీ, తిరస్కరించడం సరికాదన్నారు. ఎన్నికల్లో సెటిలర్స్ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడుతారన్నారు. వారితో పన్నులు కట్టించుకొని, ఓట్లు వేయించుకొని ఆ అంశం మా రాష్ట్ర సమస్య కాదంటే ప్రజలు మూతి పండ్లు రాలగొడతారన్నారు. ఐటీ రంగం వాళ్లు ప్రొటెస్ట్ చేస్తామంటే ఒప్పుకోకపోవడానికి



హైదరాబాద్ కేటీఆర్ జాగీరా? అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ వెళ్లి తెలంగాణ అంశంపై నిరసన తెలపవచ్చు కానీ ఏపీ ప్రభుత్వం నిర్ణయంపై ఇక్కడి ఐటీ వాళ్లు నిరసన తెలియచేస్తే అడ్డుకోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. చంద్రబాబు జాతీయస్థాయి నేత అన్నారు. చంద్రబాబు అంత అనుభవం ఉన్నవాళ్లను వేళ్లపై లెక్కబెట్టవచ్చునన్నారు. హైదరాబాద్ పదేళ్ల పాటు తెలుగురాష్ట్రాల ఉమ్మడి రాజధాని అని, అలాంటప్పుడు ఏపీకి సంబంధించిన అంశంపై ఇక్కడ నిరసన తెలియజేయవద్దంటే ఎలా? అన్నారు. ఐటీ ఉద్యోగుల నిరసనల్లో తప్పేముందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అమెరికాలో కూడా నిరసనలు జరిగాయన్నారు.



## నేడు ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర

- బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు చివరి పూజ
- గురువారం ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభం
- మధ్యాహ్నం 2 లోపు నిమజ్జనం పూర్తి చేస్తామన్న కమిటీ

వివరాలు 2లో..

## నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియాన్ని పేల్చేస్తాం

### ఖలిస్తానీ టెర్రరిస్ట్ వార్నింగ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య నేపథ్యంలో భారత్-కెనడా మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. కెనడాలోని ఓ గురుద్వారా లో ఉన్న ఆయనను జూన్ 18న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేయగా.. దీని వెనుక భారత్ హస్తం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. దీంతో రెండు దేశాల్లోనూ అనుకూల, వ్యతిరేక ఆందోళనలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ప్రపంచ కప్ ను టార్గెట్ చేస్తూ హెచ్చరికలు చేశారు.

వివరాలు 2లో..



## పార్టీ సంక్షోభంలో ఉంది... అందుకే బీజేపీతో పొత్తు!

తమకు అధికార దాహం లేదని, అవకాశవాద రాజకీయాలు చేయమని వ్యాఖ్య

కర్ణాటక రాజకీయ పరిస్థితులపై అమిత్ షాతో మాట్లాడామని వెల్లడి

పార్టీని కాపాడుకునే లక్ష్యంతో బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని స్పష్టీకరణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీతో పొత్తుకు సై అని, ఎన్డీయేలో చేరడంపై మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత దేవేగౌడ స్పందించారు. తమకు అధికార దాహం లేదని, అలాగే అవకాశవాద రాజకీయాలు చేయమన్నారు. తమ పార్టీ లౌకిక ప్రమాణాలకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మైనార్టీలను ఎన్నటికీ నిరాశపరచమని చెప్పారు. కర్ణాటకలోని రాజకీయ పరిస్థితులను కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు వివరించామన్నారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు రెడ్ అలర్ట్.. మరో మూడు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబాద్ సిటీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. నగరానికి భారీ వర్ష సూచన ఉందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే పలు చోట్ల బీభత్సమైన వర్షం పడుతోంది. ఈ క్రమంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈదురుగాలులు,ఉరుములతో కూడిన భారీ వర్షం పడనుందని

వివరాలు 2లో..



## ఖలిస్థానీ గ్యాంగ్‌స్టర్లపై ఎన్ఐఏ ఉక్కుపాదం..




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖలిస్థానీ గ్యాంగ్‌స్టర్లపై ఎన్ఐఏ ఉక్కుపాదం మోపుతోంది. భారత్, - కెనడా మధ్య దౌత్య చిచ్చు పెట్టిన ఖలిస్థానీ అంశంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సీరియస్ గా ఫోకస్ పెట్టింది. ఖలిస్థాన్ సానుభూతిపరులు, గ్యాంగ్‌స్టర్లపై ఫోకస్ పెట్టిన ఎన్ఐఏ ఆరు

వివరాలు 2లో..

## అప్పులు చేసి పెళ్లిళ్లు చేయవద్దన్న కర్ణాటక ముఖ్యమంత్రి...

సాధారణ, సామూహిక వివాహాలు ప్రోత్సహించాలని సూచన

రుణాలు పొంది, అప్పులు చేసి ఆడంబరంగా పెళ్లి చేయడం మానుకోవాలని వ్యాఖ్య

ఆడంబరాల కోసం చేసే అప్పులు తీర్చేందుకు జీవితాంతం కష్టపడాల్సి వస్తోందన్న సీఎం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సమాజంలో సాధారణ, సామూ హిక వివాహాలను ప్రోత్సహించాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరా మయ్య అన్నారు. అప్పులు చేసి ఆడంబరంగా వివా హ వేడుకలు నిర్వహించ వద్దన్నారు. మైసూరు సమీ పంలోని చామరాజనగర్‌లోని



వివరాలు 2లో..

# నేడు ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర

రేపు(సెప్టెంబర్ 28) ఉదయం 6 గంటలకు ఖైరతాబాద్ గణేశుడి శోభాయత్ర ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో ఖైరతాబాద్ గణేశుడికి బుధవారం(సెప్టెంబర్ 27) అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

రేపు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల మధ్య నిమజ్జనం చేయనున్నట్లు గణేశ్ ఉత్సవ సమితి వెల్లడించింది.

భారీ బందోబస్తు.. హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గణేశ్ నిమజ్జన కార్యక్రమం కోసం హైదరాబాద్‌లో 40 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ 5 చోట్ల 36 క్రేన్లు, పదుల కొద్ది జేసీబీలు, టిప్పర్లు, వేలాది మంది సిబ్బందితో నిమజ్జన ప్రదేశాలు సిద్ధమయ్యాయి. దాదాపు 48 గంటల పాటు సాగే ఊరేగింపును 20 వేలకు పైగా సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించనున్నారు.

**భారీగా భక్తుల రాక....**

సెప్టెంబర్ 28న ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం నేపథ్యంలో... ఈరోజు(సెప్టెంబర్ 27) భారీగా భక్తులు తరలివస్తున్నారు. భారీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నారు.

# హైదరాబాద్‌కు రెడ్ అలర్ట్..
# మరో మూడు రోజులు భారీ వర్షాలు

- మొదటి పేజి తరువాయి

తెలిపింది.దాదాపు గంట నుంచి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి, అశోక్ నగర్, మియాపూర్, ఖైరతాబాద్, లక్డికాపూల్, దిల్ సుఖ్ నగర్, అబిడ్స్, కోఠి, బషీర్ నగర్, సుల్తానా బజార్, బేగంబజార్, అఫ్జల్ గంజ్ పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. భారీ వర్షానికి నగరంలో చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మరో వైపు మరో మూడు రోజుల పాటు తెలంగాణలో తేలిక పాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వానలు పడతాయని తెలిపింది. హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్ గిరి, వనపర్తి, జనగామ జిల్లాలో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అక్కడక్కడా ఉరుములు,మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని వెల్లడించింది.

# పార్టీ సంక్షోభంలో ఉంది...
# అందుకే బీజేపీతో పొత్తు!

- మొదటి పేజి తరువాయి

గత పదేళ్లలో తొలిసారి హోంమంత్రితో చర్చించినట్లు చెప్పారు. పార్టీని కాపాడుకునే లక్ష్యంతోనే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామన్నారు. బీజేపీతో పొత్తు ద్వారా తమ లౌకిక ప్రమాణాలను వదులుకునేది లేదనినారు. యాభై ఏళ్ల రాజకీయ పోరాటంలో తమ పార్టీలో ఏ ఒక్క వర్గానికి అన్యాయం జరగలేదన్నారు. బీజేపీతో పొత్తు నిర్ణయానికి ముందు తమ పార్టీకి చెందిన 19 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలతో పాటు మరికొందరు నేతలతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. పదేళ్ల తర్వాత హోంమంత్రిని కలిసి చర్చించినట్లు చెప్పారు. ప్రధాని మోదీ బిజీగా ఉంటారని ఆయనను ఇబ్బంది పెట్టవద్దని కలవలేదని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వం పతనం కావడానికి కారణమెవరు? అని దేవేగౌడ ప్రశ్నించారు. రాహుల్ ఇక్కడకు వచ్చి తమను బీజేపీకి బీ-టీమ్ అంటారని, ఇది తనకు కాంగ్రెస్ ఇచ్చిన సర్టిఫికెట్ అన్నారు. దశాబ్దాలుగా ప్రజల కోసం పోరాడుతోన్న ఈ పార్టీని కాపాడుకోవాల్సి ఉందన్నారు. అంతే తప్ప అవకాశవాద రాజకీయాల కోసం, అధికార దాహంతో పొత్తు పెట్టుకోలేదన్నారు. తాము సంక్షోభంలో ఉన్నామని, పార్టీని కాపాడుకోవాలన్నారు.

# ఖలిస్థానీ గ్యాంగ్‌స్టర్లపై ఎన్ఐఏ ఉక్కుపాదం..

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. పంజాబ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లో సోదాలు కొనసాగుతున్నాయి. మొత్తం 50 చోట్ల ఈ దాడులు జరుగుతున్నాయి.ముఖ్యంగా ఖలిస్థాన్ గ్యాంగ్ స్టార్ల హవాల పద్ధతులపై ఎన్ఐఏ సీరియస్ గా ఫోకస్ పెట్టింది. భారత్‌లో నియమించుకొన్న వ్యక్తులకు ఇతర దేశాల్లోని ఖలిస్థానీలు-గ్యాంగ్‌స్టర్ల నుంచి హవాల మార్గంలో డబ్బులు వస్తున్నాయని.. వీటిని ఉపయోగించి వారు డ్రగ్స్, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నారని ఎన్ఐఏ వర్గాలు చెబుతున్నాయి.

వీరికి పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ నుంచి సహకారం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే యూఏపీఏ కింద అరెస్టు చేసిన వారి నుంచి ఈ సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బుధవారం (సెప్టెంబర్ 27న) పంజాబ్‌లో 30 చోట్ల, రాజస్థాన్‌లో 13, హరియాణాలో నాలుగు చోట్ల, ఉత్తరాఖండ్‌లో రెండు, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో ఒక్కో చోట తనిఖీలు జరుగుతున్నాయి.

ఇప్పటికే భారత్ నుంచి పారిపోయి యూకే, కెనడా, దుబాయ్, పాకిస్థాన్ ఇతర దేశాల్లో ఆశ్రయం పొందుతున్న 19 మంది ఖలిస్థాన్ ఉగ్రవాదుల జాబితాను ఎన్ఐఏ విడుదల చేసిన విషయం తెలిసిందే.

# చదువుల ఒత్తిడి.. ఆన్ లైన్ గేమ్స్ కు బానిసై..
# హైదరాబాద్ లో పదో క్లాసు బాలుడి ఆత్మహత్య

### తల్లికి మెసేజ్ పెట్టి అపార్ట్ మెంట్ టెర్రస్ పైకి..
### అర్ధరాత్రి 35వ అంతస్తు పైనుంచి దూకిన బాలుడు
### తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి



హైదరాబాద్ : ఓవైపు చదువుల ఒత్తిడి.. మరోవైపు ఆన్ లైన్ గేమ్స్ కు అలవాటుపడిన పదో తరగతి బాలుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. అపార్ట్ మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని మై హోం అపార్ట్మెంట్ లో ఎం.సురేశ్ కుమార్ రెడ్డి భార్యా పిల్లలతో ఉంటున్నారు. ముంబైలోని ఓ కంపెనీలో పనిచేస్తున్న సురేశ్ కుమార్.. వారాంతాల్లో హైదరాబాద్ కు వచ్చి వెళుతుంటారు. సురేశ్ భార్య స్వరూప, ఇద్దరు కొడుకులతో కలిసి ఫ్లాట్ నెం 604 లో ఉంటున్నారు. ఇద్దరు కుమారుల్లో ఒకడైన రేయాన్ష్ రెడ్డి ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూలులో పదో తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో వ్యక్తిగత కారణాలతో చనిపోతున్నానంటూ సోమవారం సాయంత్రం రేయాన్ష్ తన తల్లికి మెసేజ్ పెట్టాడు. ఆపై ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. మెసేజ్ చూసుకున్న స్వరూప.. కొడుకు కోసం అపార్ట్మెంట్ తో పాటు స్నేహితుల ఇళ్లల్లో గాలించారు. అర్ధరాత్రి వరకూ వెతికినా రేయాన్ష్ ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు అపార్మెంట్ సీసీటీవీ కెమెరాలు పరిశీలించినా ఎలాంటి క్లూ దొరకలేదు. మంగళవారం ఉదయం అపార్మెంట్ పక్క బ్లాక్ లో నేలపై పడి ఉన్న రేయాన్ష్ మృతదేహాన్ని గుర్తించారు. అపార్మెంట్ పైనుంచి దూకడంతో తల ఛిద్రమైందని పోలీసులు వివరించారు. ప్రాథమిక విచారణలో చదువుల్లో ఒత్తిడి కారణంగానే రేయాన్ష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలిందని వివరించారు. సురేశ్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# గణేష్ నిమజ్జనం సందర్భంగా అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో సేవలు

హైదరాబాద్ : గణేష్ నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మెట్రో తన సేవలు పొడిగించింది. మెట్రో రైళ్లను గురువారం(సెప్టెంబర్ 28) ఉదయం 6 గంటల నుంచి (సెప్టెంబర్ 29) అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. భక్తుల రద్దీ దృష్ట్యా మెట్రోరైలు సమయాన్ని పొడిగిస్తున్నామని మెట్రో అధికారులు వెల్లడించారు.

మెట్రో పొడిగించిన సేవలు గురువారం(సెప్టెంబర్ 28) ఉదయం 6 గంటలకు ప్రారంభమై.. శుక్రవారం(సెప్టెంబర్ 29) అర్ధరాత్రి 1 గంటల వరకు కొనసాగుతాయి. భారీ గణేష్ నిమజ్జన ఊరేగింపులలో పాల్గొనే వేలాది మంది భక్తులకు ఈ నిర్ణయం ఉపశమనం కలిగిస్తుందని అధికారులు తెలిపారు.

చివరి రైలు సెప్టెంబర్ 29 తెల్లవారుజామున 1 గంటలకు ప్రారంభ స్టేషన్ల నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించి, సుమారు 2 గంటలకు సంబంధిత గమ్యస్థానాలకు చేరుకుంటుందని ప్రకటించారు. ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రయాణికులు భద్రతా సిబ్బందికి, మెట్రో సిబ్బందికి సహకరించాలని హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు కోరారు.

# నిజ్జర్ హత్యలో పాక్ ఐఎస్ఐ హస్తం!

హైదరాబాద్ :ఖలిస్థాన్ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ పాత్ర ఉన్నట్టు వెలుగు చూసింది. నిజ్జర్ హత్యకు ఐఎస్ఐ పథక రచన చేసినట్టు బయటపడింది. భారత్-కెనడా సంబంధాలను దెబ్బకొట్టడానికి పాకిస్థాన్ కు చెందిన గూఢచర్య సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ఈ పన్నాగం వేసినట్టు విశ్వసనీయ వర్గాలు భావిస్తున్నాయి. గడిచిన రెండేళ్లుగా పాకిస్థాన్ లోకి అడుగు పెట్టిన రౌడీ ముఠాలకు పూర్తి సహకారం అందించాలంటూ నిజ్జర్ పై ఐఎస్ఐ ఒత్తిడి తీసుకొచ్చినట్టు తెలిసింది. కానీ, ఐఎస్ఐ కోరినట్టు చేయకుండా, ఖలిస్థాన్ మాజీ నాయకుల వైపే నిజ్జర్ మొగ్గు చూపించినట్టు సమాచారం. దీంతో నిజ్జర్ హత్యకు నేరస్థులను ఐఎస్ఐ రంగంలోకి దింపింది. నిజ్జర్ ను అడ్డు తొలగించడం వల్ల ఆ స్థానంలో మరో వ్యక్తిని కూర్చోబెట్టి, తాము చెప్పినట్టు ఆడించొచ్చన్నది ఐఎస్ఐ వ్యూహం. ఇప్పుడు నిజ్జర్ స్థానంలో మరో నేతను తెరపైకి తీసుకొచ్చేందుకు ఐఎస్ఐ ఏజెంట్లు కెనడాలో ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాదులు అందరినీ ఒక్కటి చేసే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. అయితే, నిజ్జర్ హత్యోదంతంలో భారత్ ప్రభుత్వం ప్రమేయం ఉందన్న దానికి ఖచ్చితమైన ఆధారాలు ఉన్నాయని కెనడా ప్రధాని ట్రూడో స్వయంగా ప్రకటించడం గమనార్హం. ఈ కేసులో నిజమైన దర్యాప్తు జరిగితే కానీ, అసలు నిజం బయటకు రాదు.

# నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియాన్ని పేల్చేస్తాం

- మొదటి పేజి తరువాయి

ఐసిసి ప్రపంచ కప్ 2023 తొలి మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న నరేంద్ర మోడీ స్టేడియం(అహ్మదాబాద్)పై దాడికి ప్లాన్ చేస్తున్నట్లు పన్నూన్ చెప్పుకొచ్చాడు. అందుకు సంబంధించిన రికార్డింగ్ కాల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**ఈ ప్రపంచ టెర్రర్ కప్‌కు నాంది..!**

"షహీద్ నిజ్జర్ హత్యపై, మేము మీ బుల్లెట్లకు వ్యతిరేకంగా పోరాడబోతున్నాం.. జరిగేది క్రికెట్ వరల్డ్ కప్ కాదు.. వరల్డ్ టెర్రర్ కప్.." అన్న సందేశం అందులో ఉంది. అలాగే, "కెనడా ప్రధాని ట్రూడోను అగౌరవపరిచినందుకుగానూ.. భారత రాయభారి వర్మను హతమారుస్తాం అన్నట్లు అందులో హెచ్చరించారు. వర్మను భారత్ కు తిరిగి తీసుకురావడం, ఒట్టావాలోని భారత రాయబార కార్యాలయాన్ని మూసివేయడం చాలా తెలివైన పని.." అని అందులో వెల్లడించారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయనున్నారు.

# అప్పులు చేసి పెళ్లిళ్లు చేయవద్దన్న కర్ణాటక ముఖ్యమంత్రి...

- మొదటి పేజి తరువాయి

ఎంఎం హిల్స్ టెంపుల్‌లో బుధవారం జరిగిన సామూహిక కల్యాణోత్సవంలో పాల్గొన్న సిద్ధరామయ్య మాట్లాడుతూ... అప్పులు చేసి లేదా రుణాలు పొంది వివాహ వేడుకలను ఘనంగా జరుపుకోవడం సరికాదన్నారు. వ్యవసాయ రుణాలు పొంది ఆడంబరంగా పెళ్లి వేడుకలు నిర్వహించడం మానుకోవాలన్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు గొప్పలకు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. బయట రుణాలు తీసుకువచ్చి ఆర్భాటంగా పెళ్లిళ్లు చేయడం ఎంతమాత్రం పద్ధతి కాదన్నారు. పేద, శ్రామిక వర్గాల ప్రజలు ఆడంబరాల కోసం చేసిన అప్పులు తీర్చేందుకు జీవితాంతం కష్టపడాల్సి వస్తోందన్నారు. అందుకే సమాజం నిరాడంబరంగా జరిగే సామూహిక వివాహాలను ప్రోత్సహించాలన్నారు.

# వ్యారంటీ లేని కాంగ్రెస్ గ్యారంటీ ఎలా ఇస్తుంది?

- మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వస్తే ఏడాదికో ముఖ్యమంత్రి మారుతారన్నారు. ఇంకా కాంగ్రెస్ కు ఎన్ని అవకాశాలు ఇవ్వాలని ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా గంభీరావు పేటలో లబ్ధిదారులకు 378 డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేశారు కేటీఆర్.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... గంభీరావుపేటలో 365 రోజులు మంచినీళ్లకు ఢోకా లేదన్నారు కేటీఆర్. మన రాష్ట్రంలో ఉన్న పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతుల ఖాతాలో 73 వేల కోట్లు వేశామని చెప్పారు. రెండు వందల పెన్షన్ ఇవ్వలేనోళ్లు.. 4 వేల పెన్షన్ ఇస్తారంటే నమ్మాలా అని ప్రశ్నించారు . తాము లక్ష రుణమాఫీ చేస్తే.. కాంగ్రెస్ 2లక్షలు చేస్తామని చెబుతోందని.. కేసీఆర్ 2 వేల పెన్షన్ ఇస్తే.. వాళ్లు 4 వేలు అంటున్నారు..ఓట్ల కోసం కాంగ్రెస్ ఎన్నైనా చెబుతుందన్నారు. 65 ఏళ్లు చేయలేనోళ్లు ఇవాళ వచ్చి ఏదో చేస్తారంటే ఎవరూ నమ్మబోరన్నారు కేటీఆర్. ఎన్నికల్లో మందు, డబ్బు పంచనని చెప్పానని.. అలా చెప్పడానికి చాలా ధైర్యం కావాలన్నారు కేటీఆర్. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే రాష్ట్రం ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు చేశారని చెప్పారు. రైతుబంధు,రైతుబీమా,24గంటల ఉచిత విద్యుత్, లక్ష రుణమాఫీ చేశారన్నారు.దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో ఉన్నాయన్నారు కేటీఆర్..

# మోదీ మహబూబ్‌నగర్ పర్యటనలో స్వల్ప మార్పులు

- మొదటి పేజి తరువాయి

ఆ తరువాత మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 2:15 గంటల వరకు హైదరాబాద్?లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 2:25 గంటలకు బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి 3:05 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటారు. అయితే తాజా షెడ్యూల్ ప్రకారం.. బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నాక డైరెక్ట్ గా మహబూబ్ నగర్ చేరుకుంటారు. హైదరాబాద్ లో ఎక్కడా ఆగకుండా డైరెక్టుగా మహబూబ్ నగర్ చేరుకుంటారు. మోదీ షెడ్యూల్ ను పీఎంవో రిలీజ్ చేసింది.

# హైదరాబాద్ సిటీలో కుండపోత వర్షానికి జీహెచ్ఎంసీ అలర్ట్

హైదరాబాద్ లో కుండపోత వర్షం పడుతోంది. దీంతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి. వర్షం వల్ల సమస్యలు %ఽ% సహాయం కోసం GHMC-DRF సహాయం కోసం 040-21111111, 9000113667లో కంట్రోల్ రూంకు డయల్ చేయాలని కోరారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలు, ఈవీడీఎం బృందాలు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. కాసేపటి నుంచి మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి, అశోక్ నగర్, మియాపూర్, ఖైరతాబాద్, బంజారహిల్స్, లక్డికాపూల్, దిల్ సుఖ్ నగర్, అబిడ్స్, కోఠి, బషీర్ నగర్, సుల్తానా బజార్, బేగంబజార్, అఫ్జల్ గంజ్ పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో మేఘాలు నల్లగా మారి కుండపోత వాన కురుస్తోంది. భారీ వర్షానికి సాయంత్రం వేళ కావడంతో ఇంటికి వెళ్లే ఉద్యోగులు, పలు పనుల నిమిత్తం బయటికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి రోడ్లపైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు ప్రధాన కూడళ్లలో కిలోమీటర్ మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## గిన్నిస్ రికార్డు, ఉత్తమ అధ్యాపకురాలు డాక్టర్ జహీదాబేగం కు ఆత్మీయసన్మానం..



**శుభ తెలంగాణ :** హయత్ నగర్ డిగ్రీ కళాశాలలో డాక్టర్ జహీదాబేగం కు ఆత్మీయ సన్మానము బుధవారం ప్రభుత్వ కళాశాల డిగ్రీ హయత్ నగర్ నందు పలు అవార్డులు సాధించి ముఖ్యంగా గిన్నిస్ రికార్డు, ఉత్తమ అధ్యాపకురాలు తమ కళాశాలకు పేరు తీసుకొచ్చిన డాక్టర్ జహీదాబేగం ను ప్రిన్సిపల్ డాక్టర్ కే. జ్యోత్స్నప్రభ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యుఎసి డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సునీత, డాక్టర్ శంకర్, డాక్టర్ హృదయ రాజు, డాక్టర్ సురేష్, పట్టా వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ గీత నాయక్, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ ఏలేందర్, డాక్టర్ ఆదాము, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిఏవో రాజ్ కుమార్ లక్ష్మి లావణ్య డాక్టర్ జహీదను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ జహీదా బేగంతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీదా బేగం అవార్డులు సాధించడంలో తనవిజయ ప్రణాళికలను, ఇతర కష్టాలుష్టాలను పంచుకున్నారు.

# అప్పు ప్రతి రైతు ఒక్కరూ సకాలంలో చెల్లించాలి.

పిఏసిఎస్ చైర్మన్ చల్ల.లింగారెడ్డి.



**శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారంగా సంఘంలోని అప్పుదారులు అసలు వడ్డీ కలుపుకొని 45 లక్షల 54 వేల రూపాయలు సంఘమునకు రాబడి రావాల్సి ఉంది. ఎల్ టి లోన్లు గతంలో తీసుకున్నటువంటి 120 మందికి అసలు వడ్డీ అప్పుకు లీగల్ ఆక్షన్ చేయుటకు సంఘపాలకు వర్గం సుముఖంగా ఉన్నదని సభ్యులు హెల్ టి లోన్లు త్వరగా చెల్లించాలని లింగారెడ్డి తెలిపారు. మండలంలోని గ్రామాల్లో రైతు బంధువులకు ఎలాంటి ఎరువులు కొరత లేకుండా డిఏపి, యూరియా ఎరువులు సకాలంలో అందించినామని మార్కెట్ వారికి 59 లక్షల 20వేలు రూపాయలు చెల్లించడం అయినదని, రబీ సీజన్లో 629 రైతులు నుండి 84,441 బస్తాలు ధాన్యం కొనుగోలు చేయగా వాటి విలువ 6 కోట్ల 90 లక్షలు అయినదని చైర్మన్ లింగారెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, యాకయ్య, యాకూబ్ పాషా యాకాంబరం, జైపాల్,రమేష్, బాలయ్య, సంతోష, కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలి- చిక్క నరసింహ




**శుభ తెలంగాణ :**.చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని పద్మశాలి కాలనీ ఎన్సీడీసీ వర్క్ షెడ్ ఆవరణలో చౌటుప్పల చేనేత సహకార సంఘం 48వ వార్షిక, 60వ సాధారణ మహాసభలను మహాసభ సంఘ పర్సన్ ఇన్చార్జి కందగట్ల బిక్షపతి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశమును నిర్వహించారు. మహాసభకు ముఖ్య అతిథిగా పద్మరత్న చిక్క నరసింహ పాల్గొన్నారు. 2022- 23 సంవత్సరం కచ్చా బ్యాలెన్స్ షీట్ ను సంఘ మేనేజర్ ఆర్ శ్రీరాములు చదివి వినిపించగా సభ్యులు దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం చిక్కా నరసింహ మాట్లాడుతూ నూలు, రంగుల ధరలు విపరీతంగా పెరగటం వలన గిట్టుబాటు ధర లేక చేనేత పరిశ్రమలు తీవ్రంగా నష్టపోవడంతో సంఘము ఆర్థికంగా వెనుకబడి ఉండటం వలన చేనేత సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను వెంటనే మాఫీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గు మాణిక్యం, ఎన్ ప్రసాద్, గుర్రం నరసింహ, గుర్రం రవీందర్, ఆర్ శ్రీరాములు, జి ప్రభాకర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం కోసం.. పరితపించిన తొలి తరం ఉద్యమ నాయకుడు

- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన తొలితరం ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి, ఎమ్మార్పీఎస్ టీఎస్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నకొండూరు రోడ్డులోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రి
ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాపూజీ అని అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, సందగళ్ళ సతీష్, బడుగు లక్మయ్య, కందగట్ల బిక్షపతి, చిక్క నరసింహ, బడుగు మాణిక్యం, పిల్లలమర్రి శ్రీనివాస్, పెద్ది జగదీష్, గుర్రం నర్సింహా, గోషిక రవి, గుర్రం పాండురంగం, దోర్నాల గజేందర్,



బొగ్గుల సాలయ్య, నకిరేకంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బీరమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పైళ్ల



**శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎమ్మే లింగస్వామి నాయనమ్మ ఎమ్మే బీరమ్మ బుధవారం మృతి చెందారు ఆమె అంత్యక్రియలకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై బీరమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఎంపీటీసీ పల్సం రమేష్ గౌడ్ మండల జనరల్ సెక్రెటరీ మామిండ్ల రత్నయ్య ఐటిపాముల రవీంద్ర మార్కెట్ డైరెక్టర్ కాసుల మధుసూదన్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ గంగాధరి రాములు ఐటిపాముల సత్యనారాయణ పబ్బు వెంకటరమణ పబ్బు స్వామి గౌడ్ ఎడవల్లి శాంతి కుమార్ పోలేపాక బిక్షపతి సత్యనారాయణ రామచంద్రం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండల పరిధిలోని కిషన్ నాయక్ తాండ లో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం రోజు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి
అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి మాట్లాడుతూ కేసిఆర్ గారి సారధ్యంలో నేడు మన నియోజకవర్గంలో తండాలను స్వయం పాలన దిశగా మలుస్తు 60 తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రతి తాండలో మౌలిక సదుపాయాలైన త్రాగు నీరు,కరెంట్,రోడ్లు ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. నేడు కొంత మంది నాయకులు ఎన్నికలు వస్తున్న వేళా గతంలో చేసినట్లుగానే ఓట్ల కొరకు మిమ్ములను వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికీ 95 శాతం వరకు అన్ని తండాలను రోడ్లను నిర్మించడం జరిగింది అన్నారు.ఇంకొన్ని తండాలకు రోడ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు.నేడు అన్ని విధాలా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసినాం అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాజు రాథోడ్,వైస్ ఎంపీపీ పండరి యాదవ్,మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షులు పండరి,మవినెల్లి సర్పంచ్ విఠల్ రావు పాటిల్,ఎనక్ పల్లి సర్పంచ్ అంజి రెడ్డి,మండల పార్టీ సీనియర్ నాయకులు ప్రహలద్,విజయ్,బస్వరాజ్, గూడూరు మాజీ సర్పంచ్ జగప్ప,యువత నాయకులు కృష్ణ ప్రసాద్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి బప్ప మోరియా గణనాథ ఇక సెలవయ్య

**జన సమూహంతో నిమజ్జనం అయిన గణేశుడు**

**పర్యటించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**శుభ తెలంగాణ :**నవరాత్రుల ఉత్సవాలు పూర్తిచేసుకుని బుధవారం గణేష్ ని ఖమ్మం మున్నేరు వాగులో జన సమూహంతో పోలీస్ బందోబస్తుతో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ పర్యటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం చేయాలని, ఎవరిని లోపలకి వెళ్ళనీయకూడదు అని,1000 మంది సిబ్బందిని ఏర్పాటు చేయించి, శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని జరిపించారు. గణపతి బప్పా మోరియా గణనాథ ఇక సెలవయ్య అని భజన చేస్తూ



భక్తజనం నిమజ్జనంలో పాల్గొన్నారు. మున్నేరు వాగు జనసంద్రంతో పోటెత్తింది.

## కన్నుల పండుగగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర



**శుభ తెలంగాణ :**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు గాంధీ పార్క్ లోని శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం గణేశ్ నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా
మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని పూజా కార్యక్రమాలు ప్రారంభించి గణపతి నిమజ్జనం శోభయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, శివాజీ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేష్ కొయ్యడ సైదులు,ఉబ్బు వెంకటయ్య, తాడూరి పరమేష్, అంతటి బాలరాజు,భువనగిరి జిల్లా బిఆర్టియు అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మీసం చంద్రారెడ్డి, బండారు నరసింహ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బొడ్డు రాజేందర్ రెడ్డి,బొబ్బిల్ల మురళి తదితరులు పాల్గొన్నారు..

# పేదలకు వరం సీఎం సహాయనిధి



**శుభ తెలంగాణ :**సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.కంగ్టి మండల పరిధిలోని నాగూర్ కె గ్రామానికి చెందిన వెంకట్ భార్య ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 3 లక్షల రూపాయల చెక్కును లబ్ధిదారుకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి బుధవారం రోజు తననివాసం వద్దచెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యమందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ప్రజల అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు ప్రారంభిస్తే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,నాగూర్ కె సర్పంచ్ నీలమ్మ ఈరప్ప,నారాయణఖేడ్ మండల ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్,తదితరులు ఉన్నారు

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**శుభ తెలంగాణ :**సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ లో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయం, శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో, 2023 సెప్టెంబర్ 27 బుధవారం రోజున ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి జి. లాస్య నందితతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కమిటీ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ



సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రమాణస్వీకారం చేశాక మీ బాధ్యతలు పెరిగాయని, మీరు ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

- నేనే శంకుస్థాపన చేశాను.. నేనే పంపిణీ చేస్తున్నాను
- దండు మల్కాపురంలో 72డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**శుభ తెలంగాణ :** ఒకప్పటిలా నీళ్లు, విద్యుత్, ఎరువుల కోసం ధర్నాలకు అవకాశం లేదు.. ఒక్క దరఖాస్తు అందజేస్తే పని పూర్తవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 72డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించారన్నారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇంటి తాళాలను, తన సొంత ఖర్చులతో లబ్ధిదారులకు ఒక చీర, డబుల్ బెడ్ రూమ్ ఇంటి పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ల సముదాయానికి శంకుస్థాపన చేశానని, 2022లో ఉప ఎన్నిక రావడం, దండు మల్కాపురం గ్రామం నుంచి తనకు అత్యధిక మెజార్టీ రావడం తాను గెలవడం జరిగాయన్నారు. నేడు గ్రామానికి చెందిన 72మంది నిరుపేద లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసి మాట నిలబెట్టుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగన్నాథ్ రెడ్డి, సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కిష్టయ్య, కౌన్సిలర్లు కొరగొని లింగస్వామి, బండమీది మల్లేశం, బాబా షరీఫ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, తూర్పింటి యాదయ్య, బక్కతట్ల లింగస్వామి, బొడ్డు గాలయ్య, రాసాల నాగరాజు యాదవ్, చిట్టంపల్లి చంద్రశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జెండా ఆవిష్కరణ.

- జిల్లా ఇన్చార్జ్ ధారా.ప్రసాదరావు.



**శుభ తెలంగాణ :** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం గూడూరు మండల కేంద్రంలో జిల్లా ఇన్చార్జ్ ధారా ప్రసాదరావు ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించడం జరిగింది. సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ అగ్రవర్ణ పార్టీలైన కాంగ్రెస్,బి ఆర్ఎస్ బిజెపి పేదరిక వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనార్టీల ఓట్లను దండుకొని కోట్ల రూపాయలకు అధిపతులవుతున్నారనీ అని ఆయన అన్నారు. జిల్లా ఇన్చార్జ్ ఎల్ విజయకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 60 నుంచి 70 శాతం వరకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి ఉపేందర్ మాట్లాడుతూ రేపటి భవిష్యత్తు తరాల మార్పు కోసం విద్యా వైద్య ఉపాధిలో జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా ఎంత దక్కాలో అది ఒక్క బిఎస్పీ ద్వారానే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అవుతేనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ ఎడ్ల శ్రీనివాస్ ,మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజ్, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్, బీవీఎఫ్ కన్వీనర్ గులగట్టి. హేమంత్ మండల నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు



**శుభ తెలంగాణ :** (వడ్డేమాన్ సురేష్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి సందర్భంగా వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తవుటం నరహరి మాట్లాడుతూ క్విట్ ఇండియా పోరాటంలో, గైర్మల్కి ఆందోళన కార్యక్రమంలో అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ మన పద్మశాలి కులంలో జన్మించినందుకు గర్వంగా ఉందని ఆయన తెలియజేశారు. ఆయన ఆశలను ఆశయాలను ముందుకు తీసుకపోవుటలో ప్రతి ఒక్క పద్మశాలి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, ఐటి పాముల రవీందర్, ఐటి పాముల సత్యనారాయణ, జెల్లా నరేందర్, గంజి బాల నరసింహ, రాపోలు శ్రీను ,ఐటిపాముల కుమార్, ఉపేందర్ ఎక్కల దేవి శ్రీను, రమేష్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సీ.ఆర్.సీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా శివంత్ రెడ్డి నియామకం..




**శుభ తెలంగాణ :** జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్(%చీజ=జ%) వినియోగదారుల హక్కుల పరిరక్షణలో యవత్ దేశవ్యాప్తంగా తనదైన శైలిలో విస్తృతంగా పనిచేస్తూ ముందుకెళ్తున్నది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో %చీజ=జ% సేవలను మరింతగా విస్తృతం చేసే దిశగా రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా శివంత్ రెడ్డిని నియమించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు బుధవారం శివంత్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివంత్ రెడ్డి మాట్లాడుతూ... తనను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన మాట్లాడుతూ వినయోగదరులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండటానికి సమాచారం అందచేయడం, విషయపరిజ్ఞానం కలిపించడం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎవరి సమస్యను వారు పరిష్కరించుకునే విధంగా అవగాహన కలిపించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ రోజుల్లో నిత్యావసర వస్తువుల, ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారు, అలాంటి వారిపై కూడా మేము ఉక్కుపాదం మోపి, వినియోగదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనస్సాక్షిగా నిర్వహిస్తామన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు కు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా ఎన్.సీ.ఆర్.సీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ గా నియమించబడిన శివంత్ రెడ్డికి పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

## 60 శాతం ఉన్న బీసీలకే భువనగిరి టికెట్ కేటాయించాలి

- అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తాం
- పార్టీలోకి చేరికలతో బలోపేతం



**శుభ తెలంగాణ :** వలిగొండ మండల కేంద్రంలో వై ఎస్ సి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ప్రత్యేక పూజలు పాల్గొనీ అన్నదాన కార్యక్రమం ప్రారంభించినారు. ఈ సందర్భంగా బీసీ నినాదంతో బిసి లకు భువనగిరి నియోజకవర్గ టికెట్ ఇవ్వాలనే ప్రతిపాదనతో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని మాయమాటలతో ప్రజలను మభ్య పెడుతూ పరిపాలన కొనసాగిస్తున్నారని ఏ సంక్షేమ పథకాలు పెట్టిన పూర్తి చేయలేని ఘనత కేసిఆర్ పాలనకు దక్కుతుందని సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ పార్టీ వాళ్లకు మాత్రమే చెందుతున్నయని ఇది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలు తెలంగాణ భవిష్యత్తును మారుస్తాయని వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తారని అప్పుడే తెలంగాణ బంగారు తెలంగాణగా సాధ్యపడుతుందని అన్నారు. మొదటగా భువనగిరి నియోజకవర్గం లో 60 శాతం మంది ఉన్న బీసీలకు ప్రాధాన్యమిస్తే భువనగిరి జిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అందుకోసం బీసీలకు టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. కుంభం అనిల్ రెడ్డి రావడం కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుస్తుందని అధిష్టానం మేరకు ఎవరికి టికెట్ ఇచ్చినా వారికి సపోర్ట్ చేసి పార్టీని గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేసే పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్ గౌడ్, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుక్క స్వామి, నీటి సంఘం మాజీ చైర్మన్ మునుకుంట్ల అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బత్తిని నాగేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం: కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

టీయూడబ్ల్యూజే (హెచ్ 143) వినతికి స్పందించిన కలెక్టర్



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ 10 రోజుల్లోగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశం హాల్లో జరిగిన అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలు జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ స్పందించి పది రోజుల్లోగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## నాలుగో రోజుకు చేరిన గాంధీ హాస్పిటల్ నర్సుల సమ్మె




**శుభ తెలంగాణ :** గాంధీ హాస్పిటల్ లో తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అవుట్ సోర్సింగ్ నర్సులు చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరింది. గాంధీ హాస్పిటల్ మెయిన్ బిల్డింగ్ ఎదుట బైఠాయించిన నర్సులు తమ డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు. తమను రెగ్యులరైజ్ చేసి, కోవిడ్ సమయంలో పెండింగ్ లో ఉన్న అలవెన్స్ ని వెంటనే ఇవ్వాలని, తగ్గించిన జీతాలను పెంచాలని, కంటిన్యూగా నైట్ షిఫ్ట్ డ్యూటీలను వేయకూడదని వారు డిమాండ్ చేశారు. వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని తెలియజేశారు.

## అన్నదానం మహాదానం

- ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎలిమినేటి జంగారెడ్డి
- అధిక సంఖ్యలో హాజరైన గ్రామ భక్తులు



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి అన్నదాత ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి - లలిత దంపతులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటం ఆటలతో మండపం వద్దకు ఆహ్వానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గా యూత్ సభ్యులు గ్రామ మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- డి సాయినాథ్ ఆధ్వర్యంలో గణేష్ ని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం
- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



**శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ సాయిబాబా నగర్ పోచమ్మ గుడి దగ్గరలో వినాయకుని మండపం వద్ద త్రిశూల్ యూత్ అసోసియేషన్ డి. సాయినాథ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం చాలా సంతోషంగా ఉందని, గణేషుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి సాయినాథ్, బి ప్రశాంత్ గౌడ్, రాజు గౌడ్, ఇమ్రాన్, రవి, సాయి కృష్ణ, రజనీ గౌడ్, శశికాంత్ నేత మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహణ



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మదిర గోలిగూడెంలో వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు గ్రామ వార్డు మెంబర్ కొంతం సిద్ధమ్మ,ప్రభాకర్ రెడ్డి వెంకటేశ్వర్లమ్మ వెంక రెడ్డి అంగన్వాడి టీచర్ వై పుణ్యావతి ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది,కుర్చీ ఆట,సూదిలో దారం ఆటలు,స్పూన్ ఆట ఆడడం జరిగింది,ఈ యొక్క ఆటలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. బహుమతుల దాత కుసంగి శ్రీనివాస్ రాణి చేతుల మీదుగా ఇచ్చారు,వారిని శాలువాతో సన్మానించడం జరిగింది,అదే రోజు కుసంగి శ్రీనివాస్ రాణి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,అలాగే అందులోభాగంగా గోలిగూడెం పెద్దలు మహిళలు తదితరులు హాజరు కావడం జరిగింది.

## మండలంలో గణేష్ నిమజ్జనాలు.



**శుభ తెలంగాణ :**గూడూరు మండలంలోని పలు గ్రామాలలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గూడూరు, చంద్రుగూడెం, గొల్లగూడెం, మదనపురం, బోల్లెపెల్లి, అయోధ్య పురం, పొనుగోడు, గుండెంగా, మన తండలు, గ్రామాలలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనాన్ని వైభవంగా జరుపుకున్నారు. నవరాత్రులు ముగించుకొని గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ప్రతి భక్తుడు పాల్గొని పోయిరా గణపయ్య పోయిరా అంటూ దేవునికి సాష్టాంగ నమస్కారాలు చేసి అన్నదానాలు, నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీపి ప్రాయంగా గణనాథుడునీ బుధవారంతో నిమజ్జనం చేశారు. గూడూరు మండలంలో పలు గ్రామాలలో కోలహాల సందడి వాతావరణం నెలకొన్నది.

## మహారాష్ట్ర వాసిని ఆదుకున్న సురక్ష సేవా సంఘం..

- పది రోజులుగా రక్తదాతల కొరకు ఎదురుచూపు..
- సురక్ష సేవా సంఘం సర్వతో ఆపరేషన్ విజయవంతం..



**శుభ తెలంగాణ :** గుండెకు రంధ్రం పడి విషమ పరిస్థితుల్లో ఉన్న హృద్రోగి కి రక్తదానం చేసిన సురక్ష సేవా సంఘం తెలంగాణ అధ్యక్షులు కిక్కర గోపి శంకర్ యాదవ్ ఆసరాగా నిలిచారు. లతా వాల్కే మహారాష్ట్రకు చెందిన రాజ్ పూర్ వాసి ఒక హాస్పటల్లో ఆయా గా పనిచేస్తుంది. చాలా పేద కుటుంబం తన చిన్న కుమారుడు సంచిత్ విజయ్(21) కు ఈ మధ్యకాలంలో గుండెకు రంధ్రం పడి పరిస్థితి విషమంగా మారింది. దీనికి సంబంధించిన వైద్యం హైదరాబాదులో ఉందని తెలుసుకుని హైదరాబాద్ కు రావడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉండగా గత పది రోజులుగా ఎంతో మందిని రక్తం కోసం అభ్యర్థన చేయడం జరిగింది, కానీ ఫలితం లేదు. చివరికి తెలిసిన వ్యక్తుల ద్వారా సురక్ష సేవా సంఘం దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సురక్ష సేవా సంఘం రక్తదాతలను ఏర్పాటు చేసి సరైన సమయంలో రక్తదానం చేసి సంచిత్ గుండె ఆపరేషన్ విజయవంతం అవడంలో భాగస్వాములు అయ్యారు. తన కుమారుడి గుండె ఆపరేషన్ కి సకాలంలో రక్తదానం చేసి సహకరించిన సురక్ష సేవా సంఘం సభ్యులకు సంచిత్ తల్లి లత ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇర్విన్ గ్రామం లో ఘనంగా గణేశుని నిమజ్జనం వేడుకలు



**శుభ తెలంగాణ :**మాడ్గుల్ మండలం ఇర్విన్ గ్రామం లో చరకొండ రోడ్డు ప్రతాప్ కొత్త కాలనీ లో ప్రతిష్టించిన విగ్నేషుని నిమ్మజనం రంగా రంగా వైభవంగా నిర్వహించారు మహిళలు పెద్దఎత్తున పాల్గొని బతుకమ్మలతో అడిపాడారు ఈ కార్యక్రమం లో ముఖ్య అధితులుగా ఇర్విన్ ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ మాజీ వెంకటయ్య మాజీ ఎంపీటీసీ పబ్బు లక్ష్మమ్మ యాదయ్య వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం మరియు దమర్ల శివ జెంపుల సాయికిరణ్ సయ్యద్ ఫయాజ్ దమర్ల రవి తదితరులు పాల్గొన్నారు

# ఏ మొహం పెట్టుకుని జగన్ మరో అవకాశం అడుగుతారు?: ప్రత్తిపాటి

- మేము నమ్మిన న్యాయం, ధర్మం తప్పక మమ్మల్ని గెలిపిస్తాయి: ప్రత్తిపాటి
- చంద్రబాబు జైల్లో ఉన్నంత మాత్రాన శ్రేణులు అధైర్యపడట్లేదు: ప్రత్తిపాటి
- చిలకలూరిపేటలో 15వ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రత్తిపాటి




**శుభ తెలంగాణ :**రహస్య కుట్రలతో పాటు రహస్య మిత్రులు కూడా ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నట్లు కనిపిస్తోందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. హైదరాబాద్, ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారని గతంలో చెప్పిన అదే కేటీఆర్ ఇప్పుడు.. చంద్రబాబుకి సంఘీభావంగా జరుగుతున్న ఆందోళనలు, ర్యాలీలను తప్పుబట్టడం విస్మయం కలిగిస్తోందన్నారు. నిజానికి కేటీఆర్ అంటున్నట్లు ఇది రెండుపార్టీల సమస్య కాదని.. తెలుగుజాతి భవిష్యత్తుకే ఎదురైన ప్రమాదమని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు తెలుగుజాతి ఆస్తి అని.. అలాంటి వ్యక్తిని అకారణంగా జైల్లో పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులతో జైలుగోడలకే పరిమితం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాన్ని చెర విడిపించే ఈ పోరాటంలో కలసి రాకపోయినా పర్వాలేదు. కానీ అడ్డుపడవద్దని, చంద్రబాబుకి సంఘీభావంగా శాంతియుతంగా జరుగుతున్న కార్యక్రమాలను అడ్డుకోవద్దని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చిలకలూరిపేటలో ఆ పార్టీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరాయి. యడ్లపాడు మండలం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొండముదిరి ఊసరవెల్లిగా మారినట్లు అవినీతి అనకొండగా మారిన జగన్ యావత్ రాష్ట్రాన్నే మింగేయాలని చూస్తున్నాడని.. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకు తింటున్నారని ఆరోపించారు. ఏ పార్టీనో, వారి నాయకత్వాన్నో నిందించడం మా ఉద్దేశం కాదని.. నిజం వైపు, ధర్మం వైపు నిలబడమని కోరుతున్నామని చెప్పారు. ఇక ఆ స్కిల్ కేసు గురించి కొత్తగా చెప్పడానికి ఏమీ లేదని, కళ్లుండి చూడగలిగితే, చెవులుండి వినగలిగితే ఇప్పటికైనా అన్ని వాస్తవాలు ప్రభుత్వం, సీఐడీ ముందే ఉన్నాయి అన్నారు. వాటన్నింటినీ పక్కన పెట్టి, నిజాల్ని దాచి, కట్టుకథలు అల్లుతూ చంద్రబాబుని, తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారుని.. దీనిని తెలుగుజాతి క్షమించదన్నారు. రాష్ట్రాన్ని ఇలా అధోగతి పాలు చేసి మళ్లీ ఏ మొహం పెట్టుకుని మరొక్క అవకాశం ఇవ్వమని ప్రజల ముందుకు రావాలని అనుకుంటున్నారని ఆక్షేపించారు. ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని అన్ని విధాల ముంచేశారని, మరొక్క ఛాన్స్ అంటే ఇక రాష్ట్రం పరిస్థితి ఊహించుకోవడానికి భయంగా ఉందన్నారు. ప్రజలారా ఈ దుర్మార్గులు, నయవంచకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మా నాయకుడు జైల్లో ఉన్నంత మాత్రాన మా శ్రేణులు ఎవరు అధైర్యపడడం లేదని, నడిపించే నాయకత్వం మా కళ్ల ముందే ఉందన్నారు. మేము నమ్మిన న్యాయం, ధర్మం తప్పక మమ్మల్ని గెలిపిస్తాయన్నారు. జగన్ ఏ యాత్ర అయినా చేసుకోవచ్చని.. కానీ పరదాలు లేకుండా, చుట్టూ వేల మంది పోలీసులు లేకుండా చేయాలని అన్నారు. అవినీతి డబ్బుతో సాక్షి పేపర్ నడుపుతూ అందరినీ అవినీతి పరులని వాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈ రోజు

యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు , పలువురు మండలం

## స్నేహహస్తం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసరా వస్తువులు పంపిణీ



**శుభ తెలంగాణ :**కనిగిరి స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు రోడ్ల వెంబడి కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగించేవారు వారికి స్నేహ హస్తం సుధీర్ బాబు వారి కుటుంబ పరిస్థితిని గమనించి నిత్యవసర వస్తువులు బియ్యం చీరలు కూరగాయలు మొదలగు వాటిని కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా ఆయన మన చుట్టుపక్కల ఉన్న పేదవారికి కనీస సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరూ చేతనైన వరకు సహాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ఐసీటీసీ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో వినాయక నిమజ్జనం పర్యవేక్షించిన: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్లోని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు ల సమక్షంలో అధికారుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. నవరాత్రులు పూజలు అందుకొని నిమజ్జనానికి సిద్ధం అయిన గణనాథుడు సజావుగా ఊరేగింపు సమయంలో రోడ్ల పైన చెట్టుకొమ్మలు అడ్డు లేకుండా చేయాలని హార్టికల్చర్ వారికి సూచనలు చేశారు. కార్పొరేటర్ దగ్గర ఉండి సంబంధిత జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ, పోలీస్ శాఖ, శానిటేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు నిమజ్జనం చేసే సమయంలో ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చూసుకోవలసిన బాధ్యత అధికారులదే అని వారు అన్నారు. ఈ యొక్క సమీక్ష కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఇతర శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన: టీపీసీసీ ఉపాధ్యక్షులు మాల్ రెడ్డి రంగారెడ్డి...



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**వినాయక నవరాత్రి పురస్కరించుకొని మంగళవారం తుర్కయాంజల్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలు ఇందిరమ్మ కాలనీ, సూర్యవంశీ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, పెద్ద అంబర్పేట్, అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి అధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గణనాథుడు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ పసుల రాజేందర్ ముదిరాజ్, పండుగుల జయశ్రీరాజు, కందాడ అనుపమసుప్రసేన రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు పంది పెంటయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బుయ్య జ్ఞానేశ్వర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేసారం జగన్ మోహన్ గౌడ్, పవన్ గౌడ్, మనీష్ గౌడ్, నీరజ్ గౌడ్, మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్. ఎస్.యు.ఐ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య సమావేశం



**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్ డీఏ వైఎస్ ఆర్ కెపి ఎపియం వెంకటయ్య అధ్యక్షతన మండల మహిళ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో పని చేస్తున్న సిబ్బంది.స్వయం సహాయక సంఘాల పొదుపు గ్రూపులకు ఇచ్చిన శ్రీనిది,ఉన్నతి,సిఐఎఫ్,తదితర రుణాలు క్రమంగా తప్పకుండా నెల నెలా చెల్లించేలా వారికి అవగాహన కల్పించలన్నారు.గ్రామ సంఘాల లీడర్లు తమ పరిధిలో ఇచ్చిన రుణాల రికవరీ విషయంలో సహకరించాలని కోరారు.గ్రామ సంఘాలలో జరుగుతున్న పనుల గురించి తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య లీడర్లు సంతోషమ్మ,సత్యవతి,సీసీ నాగయ్య,అకౌటెంట్ మాధవి,గ్రామ సంఘాల లీడర్లు,వివోఎలు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం వాసి ఎంపిక.



**శుభ తెలంగాణ :**డపాలెం పట్టణానికి చెందిన వి.శివ నాయక్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వారు నిర్వహించిన తెలంగాణ స్టేట్ జ్యూడిషల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మరియు సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈయన బి.ఏ ఎల్ ఎల్ బి (గోల్డ్ మెడలిస్ట్) ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. అదే విధంగా ఐ.ఐ.టి ఖరగ్ పూర్ యూనివర్సిటీ నుండి మాస్టర్ ఇన్ లా పూర్తి చేశారు. అలాగే వాషింగ్టన్ డీసీ స్కూల్ ఆఫ్ ఐ.పి.ఆర్ యూనివర్సిటీ నుండి "పేటెంట్ లా"సర్టిఫికేషన్ కోర్స్ పూర్తిచేశారు.అక్టోబర్ నెల 3 వ తేదీ నాడు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈయన తల్లిదండ్రులు యర్రగొండపాలెం పట్టణంకు చెందిన వి.హరినాయక్ లైన్ మెన్ గా పనిచేసి ప్రస్తుతం గిద్దలూరు లో విధులు నిర్వహిస్తున్నారు.తల్లి మంగమ్మ హరినాయక్ (గృహిణి). ఈయన పెద్ద అన్నయ్య వి.తిరుపతి నాయక్ కూడా అడ్వకేట్ గా హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు వి.శివా నాయక్ ను అభినందనలు తెలిపారు.

# బాలినేని వర్సెస్ ఆమంచి





- వైసీపీ సంతనూతలపాడు పరిశీలకుడు భవనంపై సస్పెన్షన్ వేటు
- ఒంగోలు వైసీపీలో వర్గపోరు మొదలయ్యింది

**ఒంగోలు శుభ తెలంగాణ :**ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్నికలు తొందర్లోనే జరగనున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ సొంత పార్టీలోనే విభేదాలు వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలోనే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ వైసీపీ సంతనూతలపాడు పరిశీలకుడు భవనం శ్రీనివాసరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన వెలువడింది. దీంట్లో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భవనం శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు.

శ్రీనివాసరెడ్డి బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన వాడు. మొదటినుంచి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డి భార్య జెడ్పిటిసి సభ్యురాలు. మరోవైపు పర్చూరు నియోజకవర్గ బాధ్యుడు చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కి.. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డికి మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయి.

ఇంకోవైపు బాలినేని శ్రీనివాసరెడ్డికి.. భవనం శ్రీనివాసరెడ్డి అత్యంత సన్నిహితుడు. దీంతో కక్షపూరితంగానే ఆమంచి కృష్ణమోహన్.. భవనం శ్రీనివాసరెడ్డిపై వైసీపీ అధిష్టానానికి ఫిర్యాదులు చేశాడని.. సస్పెండ్ చేయించినట్లుగా ప్రచారం జరుగుతుంది. దీంతో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మండిపడుతున్నారు.

తన అనుచరుడైన భవనం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి తీవ్రంగా పరిగణించారు. మాజీ మంత్రి అయిన బాలినేని జిల్లా పార్టీలో చోటుచేసుకున్న తాజా పరిణామాలను తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని.. అలా చేయకుండా తన అనుచరులను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఏమిటి అంటూ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లుగా తెలుస్తోంది. దాంతోపాటు సస్పెండ్ చేసిన నాయకులను తిరిగి పార్టీలో చేర్చుకోవాలని బాలినేని సీఎంను కోరినట్లుగా ప్రచారం జరుగుతుంది.

## చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద రోడ్డు ప్రమాదాల మీద స్పందించిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోటరాజ రమేష్



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**బుధవారం మధ్యాహ్నం అడ్డరోడ్ వద్ద రోడ్డు ప్రమాదాలు గల కారణాలు ఏంటి అని పరిశీలించి మీడియాతో మాట్లాడుతూ చిలకలూరిపేట లోని అడ్డరోడ్డు సెంటర్, విజయ బ్యాంక్ సెంటర్ ,ఎన్నార్టీ సెంటర్ లలో విరివిగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. అయినా దీనికి సంబంధించిన అధికారులు ఎవరు స్పందించడం లేదు .ముఖ్యంగా స్థానిక మంత్రి ఇక్కడ నివాసం ఉండకపోవడంతో వారికి ప్రజల ప్రాణాల పట్ల ఎలాంటి బాధ్యత లేదని తెలియజేస్తున్నాను .ముఖ్యంగా అడ్డరోడ్డు వద్ద గత నాలుగు రోజుల ముందు కేరళ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు మరణించారు వారికి మా జనసేన పార్టీ నుండి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఇప్పటికైనా ఆర్టీసీ డిఎం రాంబాబు. మున్సిపల్ కమిషనర్ చక్కల గోవిందరావు. అర్బన్ సీఐ లు
రేణుక పిల్లల హాస్పిటల్ దగ్గర నుండి అడ్డ రోడ్డు వరకు ఉన్న ఆక్రమణలు తొలగించి వాహనాలు ఆగేవిధంగా ,అలాగే ఇక్కడ ఉన్న బస్సు షెల్టర్ ని పునర్ నిర్మించి ప్రయాణికులు విద్యార్థులు ఈ బస్ షెల్టర్ వద్ద సిబ్బందిని కేటాయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తున్నాము. అలా చేయని యెడల జనసేన పార్టీ నుండి ఈ అడ్డరోడ్డు వద్ద నిరాహార దీక్ష చేస్తాను .మా సొంత ఖర్చులతో ఈ బస్ షెల్టర్ నిర్మించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తామని రాజా రమేష్ తెలియజేశారు ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో నీటిబోరును వేయించిన మంత్రి ఆదిమూలపు సురేష్



**శుభ తెలంగాణ :**యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో నీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండడంతో వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, అల్లూరి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్డా అబ్రహం, జెడ్డా పెదనాగయ్య, మాకం బెంజిమెన్, జెడ్డా నాగులు తదితరులు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన మంత్రివర్యులు తన సొంత నిధులతో గ్రామంలో బోరును వేయించారు.దింతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సురేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

## కన్నుల పండుగగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**శుభ తెలంగాణ :**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు గాంధీ పార్క్ లోని శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం గణేశ్ నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని పూజా కార్యక్రమాలు ప్రారంభించి గణపతి నిమజ్జనం శోభయాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, శివాజీ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేష్ కొయ్యడ సైదులు,ఉబ్బు వెంకటయ్య, తాడూరి పరమేష్, అంతటి బాలరాజు,భువనగిరి జిల్లా బిఆర్టియు అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మీసం చంద్రారెడ్డి, బండారు నరసింహా, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బొడ్డు రాజేందర్ రెడ్డి,బొబ్బిల్ల మురళి తదితరులు పాల్గొన్నారు..



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలోనీ 33 వ వార్డు శాంతినగర్ నందు కట్టా కృష్ణ మృతి చెందినందున వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని,మాజీ సొసైటీ చైర్మన్ తోట బ్రహ్మ స్వాములు, పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు తలహా ఖాన్,శివ,బండారు. జయ నివాళులర్పించారు..!!

# నాలుగేళ్ళలో లక్షల కోట్లు దోచుకున్నారు:ముత్తుముల

### గిద్దలూరులో బాబు కి మద్దతుగా 15వ రోజు రిలే నిరాహార దీక్షలు






**గిద్దలూరు శుభ తెలంగాణ :**రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచుకున్నారని గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ గిద్దలూరులో 15వ రోజు రిలే నిరాహార దీక్షలలో రాచర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. వారికి సంఘీభావంగా టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం చేస్తామని తండ్రి పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో అరాచక పాలన చేస్తూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెడుతూ అరాచక పాలన చేస్తున్న జగన్ మోసపు రెడ్డికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కి మద్దతుగా అశోక్ రెడ్డి పోస్ట్ వ్రాసి పంపించారు.ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, నల్లబోతుల రమాదేవి, దప్పిలి కాశిరెడ్డి, బత్తిని రాజశేఖర్, మాదా రామకృష్ణ, నిబ్బరగండ్ల రామచంద్రా రెడ్డి, దూదేకుల అల్లావలి, పాపిశెట్టి శ్రీనివాసులు, సిరిగిరి వెంకటపతి, పందనబోయిన శ్రీను, మండ్ల రామలింగయ్య, దూదేకుల సయ్యద్మియా, ఎస్. టీ. తాహీర్ బాషా, దప్పిలి రామిరెడ్డి, పఠాన్ సనా ఉల్లాఖాన్, రాచర్ల అశోక్, నాగేశ్వర రెడ్డి, రమణ, వెంకటేశ్వర రెడ్డి, గల్లా ఆంజనేయులు, బొడ్డు తిరుపతిరెడ్డి, యామా వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సొంటం కళ్యాణ్ రెడ్డి, ఎం.వి సాయి, రాజా, ఖాజా, చల్లా రామకృష్ణ, బిజీగం భూపాల్, నల్లబోతుల శ్రీనివాసులు మరియు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై గళం ఎత్తిన మహిళలు

**జగన్ పాలన కక్ష పూరితం**

**చంద్రబాబు ముత్యం లా బయటకు వస్తారు**

**యర్రగొండపాలెం ఇంఛార్జి శుభ తెలంగాణ :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును రిమాండ్ ను నిరశిస్తూ నారా చంద్రబాబు నాయుడు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన బాబుతో నేను సైతం రిలే నిరాహార దీక్షలు బుధవారం నికి 14వ రోజుకు చేరుకున్నాయి.మేము సైతం అంటూ యర్రగొండపాలెం పట్టణంలోని యూనియన్ బ్యాంక్ వద్ద తెలుగుదేశం పార్టీ మహిళలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దూపాడు ఉప ఉప సర్పంచ్ ఎనిబెర అనూష రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, మచ్చలేని చంద్రబాబుపై తప్పు డు కేసు పెట్టి రిమాండు పంపి, పైశాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు.దేశ చరిత్రలో ఇలాంటి రాక్షస ముఖ్యమంత్రిని చూడలేదన్నారు.మన అధినేతనే జైల్లో పెట్టిన తరువాత కొత్తగా మనకు పోయేదేమీలేదని, అందరూ రోడ్లపైకి వచ్చి, పలు విధాలుగా నిరసనలు తెలియజేయాలన్నారు. అధి నేత చంద్రబాబు ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టే వరకు నిరసనలు కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో నడుస్తున్న జగన్ నియంత పాలనను అంతమొందించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో స్కిల్ డెవలప్మెంటన్ను తీసుకొచ్చి ఎంతో మంది యువత భవితకు బాటలు వేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో వైసీపీ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తిని జైలులో పెట్టించారంటే జగన్ ప్రభుత్వం ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తుందో ప్రజలు గమనించాలన్నారు. అన్న నందమూరి తారక రామారావు కుమార్తె భువనేశ్వరి ఏ రోజు బయటకు రాలేదని, ఇంట్లో మహిళలు బయటకు వచ్చారంటే రాష్ట్రంలో జగన్ రాక్షసపాలన ఏ విధం గా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, లలిత, లక్ష్మి, మహాలక్ష్మి, ఆదిలక్ష్మి,మండల అధ్యక్షుడు చేకూరు సుబ్బారావు, కామేపల్లి వెంకటేశ్వర్లు,తోట మహేష్ నాయుడు,వేగినాటి శీను, మంత్రు నాయక్, పయ్యావుల ప్రసాదు, లక్ష్మయ్య, బొగ్గు భాస్కర్, విజయ్, ఏడుకొండలు,యర్రగొండపాలెం మూడో వార్డ్ నెంబర్ చేదురి కిషోర్, మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్,వి.రవణమ్మ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు,నక్క సుబ్బులు,మూరం అంకమ్మ,రుద్ర రాములమ్మ,దాసు పోలమ్మ,రుద్ర అంకమ్మ,దాసు అంకమ్మ,వి.అంకమ్మ,నక్క బాగ్యలక్ష్మి,నక్క రాములమ్మ,నక్క అనంతలక్ష్మమ్మ,రుద్ర మహాలక్ష్మమ్మ,వి.ఆదిలక్ష్మమ్మ,వి.పెద్ద మంగమ్మ,రుద్ర సుబ్బులు,రుద్ర కొండమ్మ,రుద్ర చంద్రమ్మ,దాసు రాములమ్మ,దాసు సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యం: బాచిన కృష్ణ చైతన్య



**శుభ తెలంగాణ :**ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాప్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. అద్దంకి మండలం ,మనికేశ్వరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏ స్థాయిలో చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ఎమ్మెల్యే ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,ఎంపీపీ,జెడ్పీ టి సి,మండల కన్వీనర్,సచివాలయం కన్వీనర్,గృహ సారథులు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సుంకేసుల గ్రామంలో నా మట్టి నా దేశం కార్యక్రమం




**శుభ తెలంగాణ :** యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలంలోని సుంకేసుల గ్రామంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా సర్పంచి గుడ్డెపోగు రమేష్ తోపాటు పంచాయతీ కార్యదర్శి ఆర్.పెద్దిరాజు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తప్పెట్ల ఊరేగింపుగా వీధులలో తిరిగి కలశాలతో బుధవారం మట్టి,బియ్యం సేకరించారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ జన్మనిచ్చిన నేల తల్లిని స్వచ్ఛంగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నాదేశం కార్యక్రమం ఎంతో మహొన్నతమైందని, ఎందరో మహానీయుల త్యాగం ఫలితంగా స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందని, ఆ త్యాగమూర్తులను గ్రామస్థాయి నుంచి స్మరించుకోవడమే ప్రధాన ఉద్దేశం అన్నారు.గ్రామం నుండి సేకరించినటువంటి మట్టి కలశాలను మండలానికి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ కే. బేబీ,సచివాలయం సిబ్బంది వి. పురుషోత్తం,కె.శ్రీను నాయక్, షేక్.అమీర్ భాష,మౌనిక, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com